





# శ్రీకృష్ణ హెల్త్ కేర్

# మెగా హెల్త్ క్యాంప్

# గ్రాండ్ సక్సెస్

## వందలాదిగా హాజరైన సుజాతనగర్ పరిసర ప్రాంత వాసులు



- ఫ్రీ కన్సల్టేషన్‌తో పాటు అతి తక్కువ ధరలకే రోగ నిర్ధారణ పరీక్షలు
- కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని సామాన్యులకు చేరువ చేస్తున్న ఆస్పత్రి నిర్వాహకులు
- హైదరాబాద్ నగరాల్లో వైద్య వృత్తిలో నిష్ణాతులైన సిబ్బందితో సేవలు
- మరింత మందికి మంచి సేవలు అందించడమే లక్ష్యం
- రాబోవు కాలంలో మరిన్ని క్యాంపులు
- శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడి



**కొత్తగూడెం, ఫిబ్రవరి11(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లో శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ హెల్త్ కేర్ నందు ఆదివారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ క్యాంప్‌నకు సుజాతనగర్‌తో పాటు పరిసర ప్రాంత ప్రజలు వందలాదిగా హాజరై తమ ఆరోగ్య సమస్యలకు తగిన పరీక్షలు చేయించుకున్నారు.

కీళ్లు, మెకాళ్ల నొప్పులు, ఎముకలకు సంబంధించిన వైద్య సేవలను శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడి ఎంబిబిఎస్, డిఎన్‌బి, ఎఫ్ఐఓఆర్, సాధారణ అనారోగ్య సమస్యలకు సంబంధించి ప్రముఖ వైద్యులు డాక్టర్ వేణుగోపాల్ నడికుడి ఎంబిబిఎస్, ఎండి, చెవి, ముక్కు, గొంతు సమస్యలకు సంబంధించి ప్రముఖ వైద్యులు డాక్టర్ నరేష్ ఎంబిబిఎస్, ఎంఎస్ వైద్య సేవలు అందించారు. కాగా ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా కన్సల్టేషన్‌తో పాటు రక్త పరీక్షలు షుగర్ పరీక్షలు, బి.పి చెకప్ వంటివి చేశారు.

అంతేకాదు రోగ నిర్ధారణ పరీక్షల్లో ఇ.సి.జి, ఇతర రక్త పరీక్షలు, ఎక్స్ రే వంటి వాటిపై దాదాపు 50శాతానికి పైగా రాయితీతో పాటు కీళ్ల నొప్పుల ఉపశమనానికి ఆర్థోపెడిక్ చెయిర్ సెషన్ నందు ప్రత్యేక రాయితీ కల్పించి ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చేలా ఏర్పాట్లు చేశారు ఆస్పత్రి నిర్వాహకులు. దీంతో క్యాంపునకు భారీ స్పందన లభించింది. ఈ క్యాంపులో ప్రధానంగా ఎముకలు, కీళ్లకు సంబంధించిన బాధితులతో పాటు చెవి, ముక్కు, గొంతు వంటి సమస్యలతో బాధపడుతున్న వారు, సాధారణ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఎక్కువ మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వేణుగోపాల్ నడికుడి మాట్లాడుతూ.. సుజాతనగర్‌తో పాటు పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న లక్ష్యంగా సుజాతనగర్‌లో శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను ఏర్పాటు చేశామని, ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అతి తక్కువ ఖర్చుతో చేరువ చేయాలన్న సంకల్పంతో గత రెండున్నరేండ్లుగా శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ హాస్పిటల్లో 24/7 వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో అతి తక్కువ ధరలకే వైద్యం అందిస్తూ.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్ధ వైద్య సేవలు అందించాలన్న సదుద్దేశంతో సుజాతనగర్‌లో శ్రీకృష్ణ హెల్త్ కేర్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అతి సామాన్యులకు సైతం అన్ని రకాల కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తూ ప్రధానంగా క్రిటికల్ కేర్ కేసులు, ఎమర్జెన్సీ కేసులతో పాటు యాక్సిడెంటల్ కేసులకు అత్యాధునిక పద్దతుల్లో కొత్తగూడెం గుమ్మంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇంత పెద్ద స్థాయిలో క్యాంపును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మార్కెటింగ్ మేనేజర్ విశాల్ నడికుడి, ఆస్పత్రి సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

